# అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలకు వివరించాలి

- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి
- ఘనంగా ప్రభుత్వ విప్ బాల్క సుమన్ జన్మదిన వేడుకలు



మందమర్రిలోని ప్రాణహిత కాలనీలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి

మందమర్రి, అక్టోబర్ 18 : చెన్నూర్ నియోజక వర్గ పరిధి లోని మందమర్రి మున్సిపాలిటీలో ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఆధ్వ ర్యంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మంద వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మందమర్రి పట్టణంలోని ప్రాణ హిత కాలనీలో బుధవారం కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ విప్ బాల్క సుమన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ప్రాణహిత కాలనీలో విప్ సుమన్ సీఎం కేసీఆర్ మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాలు, మహిళా భవనం నిర్మాణంతో పాటు ఓపెన్ జిమ్, చిల్డ్రన్ పార్క్, వీధి దీపాలను ఏర్పాటు చేయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గడ్డం చందు, ఎన్ నరేశ్, కిట్టు, రాజేందర్, తిరుపతి, నర్సయ్య, సంపత్, రాజయ్య, మహిళా నాయకురాళ్లు స్వర్ణ, లక్ష్మి, సంధ్య, లావణ్య, భాగ్య, సావిత్రి, పద్మ, స్వరూప తది తరులు పాల్గొన్నారు.

**బెల్లంపల్లిలో..**

బెల్లంపల్లి, అక్టోబర్ 18: ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్కసుమన్ పుట్టిన రోజు వేడు కలు బుధవారం బెల్లంపల్లిలో ఘనంగా నిర్వహించారు. బీఆ ర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ ఆధ్వర్యంలో నిర్వ హించిన ప్రత్యేక కార్యక్రమంలో వంద పడకల దవాఖానలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ మరోసారి చెన్నూర్ ఎమ్మెల్యేగా సుమన్ గెలిచి మరింత అభివృద్ధి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సన్నీబాబు, యూనిస్, మొగురం వినయ్, చిలుముల సాయికుమార్, అరుణ్, నర్సి, కిరణ్, సందీప్ తదితరులున్నారు.

**లక్షెట్టిపేటలో..**

లక్షెట్టిపేట, అక్టోబర్ 18: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ జన్మ దిన వేడుకలను బుధవారం పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, పార్టీ పట్టణ అద్యక్షుడు పాదం శ్రీనివాస్, కౌన్సిలర్లు ఓరుగంటి శ్రీకాంత్, పీఏసీఎస్ చైర్మన్ గోళ్ల కాంతయ్య, మాజీ ఎంపీపీ కట్ల చంద్రయ్య, నాయకులు అంకతి కిషన్, మెట్టు రాజు, కారుకూరి సత్తయ్య, గరిసె రవీందర్, గోల్కొండ సత్తయ్య, పెట్టెం తిరుపతి, ఎనగందుల సుధాకర్ తదితరులున్నారు.

**యూత్ ఆధ్వర్యంలో..**

పట్టణ మున్సిపాలిటీలోని 9వ వార్డులో బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో యువకులు బుధవారం సాయంత్రం ప్రభుత్వ విప్ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ బర్త్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. యువకులు కేక్ కట్ చేసి స్థానిక చిన్న పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి మారిశెట్టి సుమన్ యువకులు దర్శనాల వంశీ, జనార్దన్ సాయి, ప్రవీణ్, సిద్ధు తదితరులు ఉన్నారు.



లక్షెట్టిపేట : కేక్ కట్ చేస్తున్న యువకులు



బెల్లంపల్లి : రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేస్తున్న బడికెల శ్రావణ్, నాయకులు



లక్షెట్టిపేట : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ
CLASSIFIED
WANTED
jobs
Apply Now

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
GST 5% వర్తించును
91827 77676, 91827 77679
91827 77671, 91827 77677

## విప్ బాల్క సుమన్‌తోనే చెన్నూర్ అభివృద్ధి

- తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము అశోక్ యాదవ్



కరపత్రాలను విడుదల చేస్తున్న కొమ్ము అశోక్ యాదవ్, నాయకులు

చెన్నూర్ రూరల్, అక్టోబర్ 18: ప్రభుత్వ విప్ బాల్క సుమ న్‌తోనే చెన్నూర్ నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చెందు తుందని రాష్ట్ర గొర్రెల మేకల వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము అశోక్ యాదవ్ అన్నారు. చెన్నూర్ మండలంలోని కాంబోజీపేటలో బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన కర పత్రాలను విడుదల చేసి, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథ కాలు, జరుగుతున్న అభివృద్ధిపై తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎట్టి పరి స్థితుల్లో కాంగ్రెస్‌ను నాయకులను కాని నమ్మే పరిస్థితి లేదని ముక్త కంఠంతో రైతులంతా రైతు వేదిక వద్ద ఇటీవల తీర్మానాలు కూడా చేశారని తెలిపారు. కాంగ్రెస్ పాలన అంటేనే రైతులు భయపడుతు న్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనతో రైతులంతా వ్యవసాయం వదులుకొని కూలీ పనులను వెళ్లే రోజులు వస్తాయని, మళ్లీ రైతుల ఆత్మహత్యలు పెరుగుతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు వ్యవసాయం చేసేందుకు ముందుకు రాక భూములన్నీ బీడు మూములుగా మారాయని తెలిపారు. రాష్ట్రంలో ఏర్పడ్డాక 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వడంతో వ్యవసాయానికి ప్రాధాన్యత పెరు గడంతో రైతుల సంఖ్య పెరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయ కులను గ్రామాల్లో రాకుండా రాష్ట్రం ప్రవేశపెట్టిన పథకాలను వివ రించి తిప్పి కొట్టాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకూ తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదవ కుల పెద్దలు రేకుల శ్రీనివాస్ యాదవ్, పెండ్ల రాజం, మోగిలి శేఖర్ యాదవ్, సమ్మయ్య, అక్కెం తిరుపతి అంగ సురేశ్, బట్టి మహేశ్ తదితరులున్నారు.

## బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి



ఎన్నికల అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్ బదావత్

బెల్లంపల్లి, అక్టోబర్ 18: ఎన్నికల విధులను అధికారులు బాధ్యత యుతంగా నిర్వర్తించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధ వారం పట్టణంలోని జిల్లా పరిషత్ బజార్ ఏరియా పాఠశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూములను బెల్లంపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాహుల్, ఆర్డీవో సురేశ్‌తో కలిసి ఆయన పరిశీ లించి మాట్లాడారు. ఎన్నికల అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. ఎన్ని కల నిర్వహణకు అవసరమైన పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు. డిసెంబర్ 5 వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 741 పోలింగ్ కేంద్రా లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీ ల్దార్ సుధాకర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మల్యాలను సందర్శించిన విదేశీ మహిళలు



గిరిజనులతో విదేశీ మహిళలు

జన్నారం, అక్టోబర్ 18 : జన్నారం మండలంలో మల్యాల గ్రామాన్ని విదేశీ మహిళలు సందర్శించారు. గిరిజనుల సంస్కృతీ సంప్రదాయా లను అడిగి తెలుసుకున్నారు. అడవుల్లో జీవించడంతో వారికి కలిగే లాభాలు, ఇబ్బందులు, జీవానోపాధి వివరాలను తెలుసుకున్నారు.

## ఎక్సైజ్ అధికారుల దాడులు

జన్నారం, అక్టోబర్ 18 : మండలంలో రేండ్లగూడ, మందపెల్లి, పొన కల్ గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి పీ సత్యం వద్ద 19 మద్యం,బీర్ బాటిళ్లు పట్టుకునట్లు ఎక్సైజ్ ఎస్ఐ రాబర్ట్ తెలి పారు. ఎలాంటి అనుమతి లేకుండా విక్రయిస్తున్నాడని వాటిని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు

## నాటుసారా స్థావరాలపై..

దండేపల్లి, అక్టోబర్18: దండేపల్లి మండలంలోని కర్ణపేట, తానిమ డుగు గ్రామాల్లో నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు బుధ వారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయగా, 110 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసు కున్నారు. పట్టుకున్న బెల్లం పానకం, నాటుసారా విలువ రూ.64వేల వరకు ఉంటుందన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ రాబర్ట్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

గర్మిళ్ల, అక్టోబర్ 18: మంచిర్యాల జిల్లా కేంద్రంలో గంజాయిని రవాణా చేస్తున్న వ్యక్తిని బుధవారం అరెస్ట్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ పోలీ సులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రం లోని జాఫర్ నగర్ ప్రాంతంలో నమ్మదగిన సమాచారం మేరకు అను మానాస్పదంగా తిరుగున్న తమిళనాడు రాష్ట్రం విదుర్‌నగర్ జిల్లా అరుప్పుకొట్టై గ్రామానికి చెందిన తమిళరసం అనే వ్యక్తిని తనిఖీ చేయగా అతని వద్ద కిలో గంజాయి లభించిందని, దాని విలువ సుమారు రూ.25వేలు ఉంటుందని తెలిపారు. అతడిని విచారించగా గంజాయికి బానిసై, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపా దించాలని మహారాష్ట్ర బల్లార్షలో గుర్తు తెలియని వ్యక్తి వద్ద కొనుగోలు చేసి మంచిర్యాల ప్రాంతంలో విద్యార్థులు, యువతకు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. తదుపరి విచారణ కోసం నిందితు డిని మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు.

## రూ 4.20 లక్షల నగదు స్వాధీనం



నగదును స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

బెల్లంపల్లిరూరల్, అక్టోబర్ 18: సార్వత్రిక ఎన్నికల్లో అక్రమ నగదు,మద్యం కట్టడిలో భాగంగా బుధవారం బెల్లంపల్లి వన్‌టౌన్ సీఐ బన్సీలాల్ ఆధ్వర్యంలో ఎస్ఐ విక్టర్, పోలీసులు తనిఖీలు చేప ట్టారు. పట్టణంలోని శంషీర్‌నగర్‌కి చెందిన సిరికొండ కనకయ్య వద్ద నుంచి రూ 3లక్షలు, కాంట్రాక్టర్‌బస్తీకి చెందిన వొడ్నాల నర్సయ్య వద్ద నుండి రూ 1.20 లక్షల నగదు పట్టుబడినట్లు సీఐ బన్సీలాల్ తెలి పారు. తనిఖీల్లో పట్టుబడిన నగదుకు ఆధారాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకొని తదుపరి చర్యల కోసం ఎఫ్ఎస్‌టీ టీం సభ్యులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు.

## మంచిర్యాలలోరూ. 90 వేలు సీజ్

గర్మిళ్ల, అక్టోబరు 18: మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఎలాంటి ఆధా రాలు లేకుండా తరలిస్తున్న 90 వేల రూపాయల నగదును సీజ్ చేసి నట్లు పట్టణ ఎస్ఐ రాజేందర్ తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక బస్టాండ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న పెద్దపల్లి జిల్లా జూలపల్లి గ్రామానికి చెందిన బెజ్జంకి రాజేందర్‌ను తనిఖీ చేయగా అతని వద్ద రూ.90 వేల రూపాయల నగదు లభించిందని తెలిపారు. నగదుకు సంబంధించి ఆధారాలు చూపకపోవడంతో నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ తని ఖీల్లో ఎన్నికల స్క్వాడ్. ఎస్ఐ రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.